3. చెఱను చెఱగcబట్టిన ప్రభువా - ధనరులకెల్ల - వరములను విరివి నిడితివా = పరముకేగి పరమతండ్రి - పరమున కుడిపార్శ్వమందుc - దిరముగాc గూర్చుండి యుండి - తిరిగి ధరకు వచ్చెదవా ॥పరమ॥

4. నీదు రాక కెదురుజూచెడి - నీ దాసులను - సదయతతో జూడుమో ప్రభో = మాదినపు ప్రార్థనలను - మాదు స్తోత్రములను మిగులc - బ్రోదిగా గైకొనుచు నేడు - బ్రోవుమయ్య మమ్ములను ॥పరమ॥

5. పంపుమయ్య నీదు ఆత్మను - పదిలముగ దయతో - సొంపుగ నీ శుద్ధాత్మను - నింపుమయ్య నీదు కృపతో - ఇంపగు నీవరములతో - సొంపు గాను నీదు సేవ - జేయనిలను నెల్లపుడు ॥పరమ॥

- బన్యన్ జోసఫ్

## 226 క్రీస్తు ఆరోహణము

రాగము - ఆనందభైరవి (చాయ: నీకన్న యిక వేరే) తా - త్రిపుట

మేఘంబుపై నెక్కి - మేలుగ ప్రభు క్రీస్తు - యాకసంబున కేగెను = ప్రాకటముగను ఆత్మనంది - ప్రజ్ఞ మీరగ సాక్ష్యమిచ్చి - యేక దీక్షను యేసు రాకకు - నెదురు జూడుడటంచు ప్రభువు ॥మేఘంబు॥

1. యూదయ్య - సమరయ్య - ప్రాంతంబులంతట - నాదు వార్తను జాటరే = భూదిగంతము వరకు మీరు భూరి సాక్షులగుచు నాకు - సాదరంబుగ సత్య విశ్వా - సంబులన్ మనుడంచు ప్రభువు ॥మేఘంబు॥

2. గలిలయ్యులార మీ - రాశతో నెందుకు - తిలకించు చున్నారట్లు = వెలయపరమున కెట్లు నేగెనొ - యిలకు నా ప్రభువట్లెమరల - యలర వచ్చుట మీరు గాంచెద - రంచు దూతలు బల్కిరపుడె ॥మేఘంబు॥

3. శ్రీ సంఘ మిదివిను మా యేసు ప్రభు క్రీస్తే - భాసిల్ల మఱి వచ్చును = యేసు ప్రభుని యడుగు జాడల - యేపు మీరగ నడచు కొనుచు - నీసు రక్షణ నిలకుజాటుచు - నెదురు జూడుము యేసు కొఱకే ॥మేఘంబు॥

- తూలూరి ప్రకాశము



# క్రీస్తు పునరాగమనము

## 227 క్రీస్తు రెండవ రాకడ

రా - కమలామనోహరి తా - ఆది

కోలాహలముగc - గూరిమితోc గూడి - కోలాటమాడను రా రా - మా - పాలిటి యేసుని పేరc - మాపాలిటి యేసుని పేర - మ - మ్మేలెడి దేవుని పేరc ॥గోలాహలముగ॥

1. మా సామి యా మోక్ష - వాసుండు నైనట్టి - యేసయ్య పోకను జూడు - మా యేసయ్యరాకను బాడు - యేసయ్య రాకను బాడు - నీ హోసన్న - యని మదివేడు ॥కోలాహలముగ॥

2. పాపంబులన్ మోసి - ప్రాణంబు బలి యిచ్చి - తాc బరమున కేగలేదా - నీ - జ్ఞాపకములోనికి రాదా - జ్ఞాపకములోనికి రాదా - నీ ప్రాపకుcడై యుండలేదా ॥కోలాహలముగ॥

3. ఏలినవాడైన - యేసుని రాకను - నాలించి చూడవదేర - నిను పాలించు వాడనుకోర - పాలించువాడనుకోర - పరి - శీలించువాడనుకోర ॥కోలాహలముగ॥

4. అంతములో భువి - కా యేసునాధుండు - చెంతను దూతలతోడ - బల్ - వింతగ వచ్చును జూడ - వింతగ వచ్చును జూడ - న - త్యంత బలముతోడ రాcడ ॥కోలాహలముగ॥

5. ఆకాశ భూమ్యాదు - లార్భటిలు దూతల - మూకలతోc గూడినాcడు - ఈ । లోకాని కేతెంచుcవాడు - లోకాని కేతెంచువాcడు - ఇcక వీకతోc బ్రభుని బాడు ॥కోలాహలముగ॥

6. భీకర సింహపు - టాకారముతోను - ఢీకొని మేఘములతోడ - బల్ - బాకారవంబులు బాడ - బాకారవంబులు బాడ - నిటు - ఢీకొని వచ్చెను జూడ ॥కోలాహలముగ॥